News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :27 | ఖమ్మం | బుధవారం,మార్చి 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- మహిళలకు గుడ్ న్యూస్.. నెలరోజుల్లో మహాలక్ష్మీ స్వశక్తి గ్రూప్ స్టాల్స్ : సీఎం రేవంత్?రెడ్డి ?
- నేనేం పాపం చేశానని... కేసీఆర్, కేటీఆర్, కవితలు ఆ మాట అంటున్నారు?: రేవంత్ రెడ్డి
- ప్రభుత్వాన్ని కూలగొడతామని ఎందుకు అంటున్నారని నిలదీత
- ప్రభుత్వాన్ని పడగొడతామనే నేతలను చీపుర్లతో కొట్టి పంపించాలని మహిళలకు పిలుపు
- మహిళా సంఘాల్లోని సభ్యులను కోటీశ్వరులను చేసే బాధ్యత తమదేనని హామీ





## ప్రభుత్వాన్ని పడగొడతామనే నేతలను
# చీపుర్లతో కొట్టి పంపించాలి

సీకే న్యూస్ హైదరాబాద్ : మా ప్రభుత్వాన్ని పడగొడతామని కేసీఆర్ కుటుంబం ఫామ్ హౌజ్ లో చిందులు వేస్తోంది.. ముఖ్యమంత్రి కుర్చీలో దొరలే కూర్చోవాలా? రైతు బిడ్డ కూర్చోకూడదా అని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి. మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తే మా ఆడబిడ్డలు చీపురు కట్టలు మర్లేసి కొడతారని హెచ్చరించారు రేవంత్?రెడ్డి. తెలంగాణ ప్రజలను అవమానించిన మోదీ ఓట్లెలా అడుగు తారని అన్నారు. కాంగ్రెస్ వైపు కన్నెత్తి చేస్తే మా ఆడబిడ్డలు గుడ్లు పీకి గోలీలు ఆడుకుంటారని అన్నారు. రాబోయే రోజుల్లో 10 లక్షల మంది ఆడబిడ్డలతో కవాతు చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వచ్చే ఐదేళ్లలో మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వానిదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు..63 లక్షలు కాదు.. కోటి మంది సభ్యులు కావాలి..ఐదేళ్లలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత మాది అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అప్పుడే తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుంది..ధనిక తెలంగాణగా మారుతుందన్నారు. రాబోయే నెల రోజుల్లో శిల్పారామం పక్కన స్వయం సహాయక సంఘాల మహిళలకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మహిళలు ఉత్పత్తి చేసే ప్రతి వస్తువును అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించేందుకు మహాలక్ష్మీ గ్రూప్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నెలరోజుల్లో శిల్పారామం పక్కన ఈ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే మహిళా శక్తి అని అన్నారు

వివరాలు 2లో..

## మైహోమ్ కు కాంగ్రెస్
# ప్రభుత్వం షాక్..

ఆక్రమిత 150ఎకరాల భూదాన్ భూములు ఖాళీ చేయాలంటూ షోకాజ్ నోటీసులు.

మైహోమ్ సహా మరో నలుగురికి నోటీసులు జారీ చేసిన రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ.

పదేళ్లుగా భారీ నిర్మాణాలు చేపట్టిన మైహోం సంస్థ.

భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతకు రంగం సిద్ధం.



TELANGANA BHOODAN YAGNA BOARD

Office of the
Authority & Prl. Secretary to Govt.,
Revenue Department,
Telangana Bhoodan Yagna Board,
O/o. the C.C.L.A., Hyderabad.

Lr.No. TBYB/C/76/2021 Dated: 02/03/2024

NOTICE

Take notice that, the Bhoodan lands situated at Mellacheruvu Village & Mandal, Suryapet District as shown here under were encroached by Sri Varam Rangaiah, S/o. Laxmaiah. The said lands belong to Bhoodan Yagna Board and under its custody.

Therefore, you are hereby directed to show cause under Section 24-A of Act No. 17 of 2017 amended the Telangana Bhoodan and Gramdhan Act, 1965 as to why an order requiring your eviction from the illegal encroachments of subject lands should not be issued.

Therefore you are hereby directed to appear before the Secretary, Telangana Bhoodan Yagna Board O/o. CCLA, Nampally, Hyderabad on 16.03.2024 for hearing with documentary and recorded proof evidences if any in support of your claim over the said lands.

Secretary (FAC),
Telangana Bhoodan Yagna Board.

To
Sri Varam Rangaiah,
S/o. Laxmaiah,
R/o. Mellacheruvu.

(Through the Tahsildar, Mellacheruvu Village & Mandal, Suryapet District for service and return the served copy).

SCHEDULED LAND

| Sy.No. | Extent | Village | Mandal | District |
|---|---|---|---|---|
| 1057 | 0-18 | Mellacheruvu | Mellacheruvu | Suryapet |

సీకే న్యూస్ హైదరాబాద్ :మేళ్లచెరువు:– మైహోమ్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది.గత పదేళ్లుగా మేళ్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని 150 ఎకరాల భూదాన్ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న భూదాన్ భూములను వెంటనే ఖాళీ చేయాలని రెవిన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో నడుస్తున్న భూదాన్ బోర్డు కార్యాలయం అక్రమార్కులకు నోటీసులు జారీ చేసింది. మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1057లో 160ఎకరాల భూదాన్ భూమి ఉన్నది. ఇందులోని 113 ఎకరాల భూదాన్ భూమిని మైహోమ్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం, కీర్తి సిమెంట్ పరిశ్రమ 18.20ఎకరాలు, కీర్తి సిమెంట్స్ ఎండి జాస్తి త్రివేణి 21.20ఎకరాలు భూమిని ఆక్రమించారు.మరో ఇద్దరు రైతుల వద్ద 3.19ఎకరాల భూమి కబ్జాకు గురైంది.

వివరాలు 2లో..

# గులాబీ జెండా ఖతం కాలేదు బిడ్డా..!
# యాది పెట్టుకోవాలి జాగ్రత్తగా



భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు గులాబీ జెండా ఉంటుంది ఇది ఖాయం. అక్కడో ఇక్కడో తలమానిసోనుడు ఒకడో ఇద్దరో పోతే.. కొన్ని బేవార్స్ ఛానెల్స్ బీఆర్ఎస్ ఖతమైపోయిందని మాట్లాడున్నయ్. ఇంతకు ముందు అట్ల అన్నోడు ఖతమైండు. గులాబీ జెండా ఖతం కాలేదు బిడ్డా.. యాది పెట్టుకోవాలి జాగ్రత్తగా! దొంగ ప్రచారాలకు ఎవడూ భయపడేవాడు లేడు. కొద్ది రోజుల్లోనే ఎంత వైభవంగా బీఆర్ఎస్ వచ్చి.. మళ్లీ తెలంగాణను ఎలా తీర్చిదిద్దుద్దో మీరే కళ్లారా చూస్తరు' అన్నారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ఎస్ అధినేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. పోలీసు సోదరులారా మీకు మనవి చేస్తున్నా. మీరు అనవసరంగా గ్రామాల్లో చిచ్చుపెట్టి.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని బెదిరిస్తున్నరు. ఇది మంచిది కాదు. మీరు ప్రజల స్పందన చూడండి. నేను అడుగుతున్నా.. మీ పోలీసులకు రాజకీయాలెందుకు? రాజకీయాలు ఏం అక్కరున్నయ్ ? ఇవాళ అధికారం ఎవడికి శాశ్వతం' అన్నారు.

వివరాలు 2లో..



- ముఖ్యమంత్రిగా ఉండి మాట్లాడే భాష ఇదేనా? నేను అలా మాట్లాడలేదు: కరీంనగర్ సభలో కేసీఆర్
- ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయారన్న కేసీఆర్
- ముఖ్యమంత్రిగా ఉండి పండబెట్టి తొక్కుతా... మానవబాంబును అవుతానని అంటారా? అని నిలదీత
- బండి సంజయ్‌కి, వినోద్ కుమార్‌కు పోలిక లేదని వ్యాఖ్య
- మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగిపోయాయని... చిల్లర రాజకీయం చేస్తున్నారని విమర్శ
- రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే దుఃఖం వస్తుంది..

# ప్రతి ఎన్నికల ముందు నరబలి జరగాల్సిందే!
## గీతాంజలి అంశంపై నారా లోకేశ్ పోస్టు

- రాజకీయ దుమారం రేపుతున్న తెనాలి యువతి గీతాంజలి మృతి
- విపక్షాల ట్రోలింగ్ వల్లే ఆమె ఆత్మహత్య చేసుకుందని వైసీపీ ఆరోపణ
- తెనాలి రైల్వే స్టేషన్ దృశ్యాలతో కీలక వీడియోను పోస్టు చేసిన టీడీపీ
- ఘాటుగా స్పందిస్తూ ట్వీట్ చేసిన నారా లోకేశ్

సీకే న్యూస్ హైదరాబాద్ : తెనాలికి చెందిన గీతాంజలి అనే యువతి మృతి చెందిన ఘటనపై అధికార వైసీపీ, విపక్ష టీడీపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. సీఎం జగన్ వల్ల తనకు మేలు జరిగిందని గీతాంజలి చెప్పడంతో ఆమెను విపక్షాలు టార్గెట్ చేశాయని, ట్రోలింగ్ భరించలేక ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని వైసీపీ ఆరోపిస్తోంది. అందుకు బదులుగా టీడీపీ

వివరాలు 2లో..



# గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం జగన్



- ఇటీవల ఆత్మహత్య చేసుకున్న తెనాలి యువతి గీతాంజలి
- విపక్షాల ట్రోలింగ్ వల్లే ఆమె బలవన్మరణం చెందిందని వైసీపీ ఆరోపణలు
- గీతాంజలి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం జగన్

వివరాలు 2లో..

# తెలంగాణలో నిజాం ఆనవాళ్లు లేకుండా చేస్తాం



- సీఎం రేవంత్ రెడ్డిని సవాల్ చేసిన కేంద్రమంత్రి అమిత్ షా!
- కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ కాదని తెలంగాణ ముఖ్యమంత్రి చెప్పగలడా? అని ప్రశ్న
- 400 సీట్లు గెలిచి మోదీకి కానుకగా ఇద్దామని పిలుపు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాయని ఆరోపణ

సీకే న్యూస్ హైదరాబాద్ : బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుందన్నారు హోంమంత్రి అమిత్ షా. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బీజేపీ సభలో ఆయన మాట్లాడుతూ.. కవిత లిక్కర్ స్కాం, మియాపూర్ భూ కుంభకోసంణ బీఆర్ ఎస్ పాపమే అన్నారు.

వివరాలు 2లో..

# త్వరలో కొత్త రేషన్ కార్డులు..
## మొదటి విడత 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు: కేబినెట్ నిర్ణయం

- ఆరు గ్యారెంటీల్లో మరికొన్నింటిని అమలు చేయాలని నిర్ణయించిన కేబినెట్
- మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం
- ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విచారణ జరిపించాలని నిర్ణయం

వివరాలు 2లో..



# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమిర్ అలీ ఖాన్

సీకే న్యూస్ హైదరాబాద్ : గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండ రాం, జర్నలిస్టు అమిర్ అలీఖాన్ పేర్లను రాష్ట్ర కేబినెట్ మరో మారు ఫైనల్ చేసింది. ఈ మేరకు తీర్మానం కాపీని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కు పంపాలని నిర్ణయించింది. గతంలో వీళ్లిద్దరినీ ఎమ్మెల్సీలు గా ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..



# గులాబీ జెండా ఖతం కాలేదు బిడ్డా..! యాది పెట్టుకోవాలి జాగ్రత్తగా..

**మా మీద కొన్ని కుక్కలు మొరిగినయ్..**

'మేం పదేళ్ల ప్రభుత్వంలో ఉన్నం. మామీద కొన్ని కుక్కలు మొరిగినయ్. మొరిగినా ఎవడి పాపానవాడే పోతడు అన్నం గానీ మేం ఈ దౌర్జన్యాలు చేయలేదు. మేం ఉన్నడు పోలీసులతో ఈ దౌర్జన్యాలు చేయిస్తే ఈ కాంగ్రెసోడు ఒక్కడైనా రాష్ట్రంలో మిగులునా? మేం ఆ దారిపట్టలేదు. మేం ప్రజల సంక్షేమం కోసం పని చేశాం. 24గంటల కరెంటు కోసం పని చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చాలని పని చేశాం. ముసలి, ముతకకు రూ.2వేల పెన్షన్ ఇచ్చి ఆదుకున్నాం. ఎంత చెప్పినమో అంత అమలు చేసి చూపించాం. ఒకటో అరో తప్పా అన్ని అమలు చేశాం. 1.70లక్షల మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాం. జరిగిందేదో జరిగింది. భవిష్యత్‌లో జరగాల్సింది.. నేను మీ అందరికీ కోరేది.. ఈ కరీంనగర్‌లో నిలువెత్తునా తెలంగాణ సోయి నింపుకున్నవాడు మన వినోద్ కుమార్. క్లీన్ క్యారెక్టర్ అన్న వ్యక్తి వినోద్ కుమార్. ఈయనకు బండి సంజయ్‌కి పోలిక లేదు.. పొంతనలేదు. నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. ఈ విషయాలు గమనించి ఎవరుంటే బాగుంటదని నిర్ణయించి దయచేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలి' కోరారు.

**గుండెలనిండా జై తెలంగాణ అంటరా..**

'ఈ రోజు కాంగ్రెసోడు.. బీజేపోడు కానీ గుండెలనిండా జై తెలంగాణ అంటడా..? మళ్లీ ఇదే గులాబీ జెండా అనాలి. 2001 మే 17న ఏలాగైతే సింహగర్జన చేశామో.. అదే విధంగా మతసామర్యంతోని, కులం.. మతం జాతి లేకుండా అందరం కలిసి ముందుకుపోవాలి. అందరం గొప్పగా బతకాలి. ఇవాళే రంజాన్ మాసం ప్రారంభమైంది. తెలంగాణవ్యాప్తంగా ఉన్న ముస్లి సోదరులందరికీ కరీంనగర్ వేదిక నుంచి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న. అందరం కలిసి తెలంగాణ జాతి యావత్ ఏకతాటిపై నడిచి కులమతాలకు అతీతంగా అందరం బాగుపడేందుకు గులాబీ జెండా ఉండాలి. ఈ జెండా ఉంటేనే తెలంగాణకు రక్ష. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో మనం దూసుకుపోవాలి' అన్నారు.

**బేవార్స్ ఛానెల్స్ ఎప్పుడూ ఉంటయ్..**

'కార్యకర్తలు, నాయకులకు నా మనవి. పవర్ బ్రోకర్ గాళ్లు ఎప్పుడూ ఉంటరు. కొన్ని బేవార్స్ ఛానల్స్ ఎప్పుడూ ఉంటయ్.. బీఆర్ఎస్ పుట్టిన నాడే అన్నరు. ఇది మఖలో పుట్టింది.. పుబ్బలో పోతది అని అన్నరు. పుబ్బలో పోలే.. మీ ఈపులే పగిలినయ్ బిడ్డా.. ఎక్కడి దాకా తరిమినమో మీకు తెలుసు. తెలంగాణ ఉన్నంతకాలం.. భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు ఈ గులాబీ జెండా ఉంటది. ఇది ఖాయం. అక్కడో ఇక్కడో తలమానిసోనుడు ఒకడో ఇద్దరో పోతే.. కొన్ని బేవార్స్ ఛానెల్స్ బీఆర్ఎస్ ఖతమైపోయిందని మాట్లాడున్నయ్. ఇంతకు ముందు అట్ల అన్నోడు ఖతమైండు గానీ.. గులాబీ జెండా ఖతం కాలేదు బిడ్డా.. యాది పట్టుకోవాలి జాగ్రత్తగా! దొంగ ప్రచారాలకు ఎవడూ భయపడేవాడు లేడు. కొద్ది రోజుల్లోనే ఎంత వైభవంగా బీఆర్ఎస్ వచ్చి.. మళ్లీ తెలంగాణను ఎలా తీర్చిదిద్దుద్దో మీరే కళ్లారా చూస్తరు. మీరే సలామ్‌లు కొట్టుకుంటూ వస్తరు. కాబట్టి మీ బేవార్స్ బ్రోకర్ ప్రచారాలు బంద్ చేయాలి. ఎవడో నలుగురుపోతే మనకు పోయేది ఏం లేదు. కార్యకర్తలు ప్రజాశక్తిని కూడదీసి ముందుకుపోయి అద్భుతంగా విజయాన్ని సాధిద్దాం.. మన రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దుకుందాం. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా.. జై తెలంగాణ' అన్నారు.

# ప్రభుత్వాన్ని పడగొడతామనే నేతలను చీపుర్లతో కొట్టి పంపించాలి

- మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన మహిళ గ్రూపులకు వడ్డీ లేని రుణాలు కార్యక్రమంలో మహాలక్ష్మీ స్వశక్తి పథకాన్ని ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చామన్నారు. మహిళల అభివృద్ధికి అనేక పథకాలు చేపడుతున్నామన్నారు రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వం హయాంలో మహిళలు కన్నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్ములను చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

సోనియా మాటయిస్తే వెనక్కి వెళ్లరు.. మా నాయకురాలు సోనియా అనిగర్వంగా చెప్పుకుంటామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాజకీయంగా నష్టముంటుందని తెలసినా తెలంగాణ ఇచ్చారు.. సోనియా నేతృత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సోనియా ఇచ్చిన మాట ప్రకారం.. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణంతో జర్నీ ప్రారంభించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టిస్తామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ అడ్డుకుంటుందన్నారు. 90 రోజుల్లో 25కోట్లమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మహిళా శక్తి సహకారంతో కేసీఆర్ ను బండకేసీ కొట్టి 100 మీటర్ల గోతిలో పాతిపెట్టి అధికారంలోకి వచ్చామన్నా రు సీఎం రేవంత్ రెడ్డి. అడ్డొస్తే బీఆర్ ఎస్ పైకి ప్రగతి రథాలు ఎక్కిస్తామన్నారు.ం

రూ. 400 ఉన్న సిలిండర్ ధరను రూ. 1200 చేసిన గాడిద ఎవరు అని ప్రశ్నించారు. పేదలకు ఉపయోగపడే ఆరోగ్యశ్రీని కేసీఆర్ అథోగతి పాలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆడబిడ్డలకోసం రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి. ఇంటిని చక్కదిద్దేది మహిళలే.. అందుకే అన్ని పథకాలు మహిళల కే ఇస్తున్నామన్నారు.. ఇంటాయన చేతిలో పెడితే బెల్ట్ షాపులకే వెళ్తాడని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# తెలంగాణలో నిజాం ఆనవాళ్లు లేకుండా చేస్తాం

- మొదటి పేజి తరువాయి

పదేళ్ల పాలనలో మోదీ సర్కార్ పై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదన్నారు అమిత్ షా. నీళ్లు, నిధులు, నియామకాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ విఫలం అయ్యాయన్నారు. రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తుంటే.. మోదీ మాత్రం దేశంకోసం పోరాడుతున్నారన్నారు.

మోదీ సర్కార్ పేదల పక్షపాతి అన్నారు హోంమంత్రి అమిత్ షా. ట్రిపుల్ తలాక్ చట్టంతో ముస్లిం మహిళకు న్యాయం చేశామన్నారు మోదీ. మోదీ పాలనలో ఉగ్రవాదులు తోకముడిచారని చెప్పారు అమిత్ షా. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ కుటుంబ పార్టీలన్న ఆయన.. తెలంగాణ అభివృద్ధి బీజేపీ సాధ్యమన్నారు. తెలంగాణలో నిజాం ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పారు.

ప్రధాని మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖామన్నారు హోంమంత్రి అమిత్ షా. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ కూటమి 400 సీట్లు గెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 12 సీట్లు ఖచ్చితంగా గెలుస్తుందన్నారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయం చేయదన్నారు అమిత్ షా. కాంగ్రెస్ చరిత్ర చూస్తే అన్ని స్కాములే.. దేశంల 12 లక్షల కోట్ల అవినీతికి కాంగ్రెస్ హయాంలో జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కారు హయాంలో నిత్యం బాంబు పేలుళ్లు జరిగేవన్నారు హోంమంత్రి అమిత్ షా. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి... కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ కాదని ఆయన చెప్పగలడా? అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సవాల్ చేశారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి దమ్ముంటే తాము చెప్పేది అబద్ధమని చెప్పాలన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ నామస్మరణే వినిపిస్తోందన్నారు. 400 ఎంపీ సీట్లు గెలిచి మోదీకి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీ 12కు పైగా లోక్ సభ స్థానాలు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత ప్రొటెం స్పీకర్‌గా మజ్లిస్ పార్టీ నేతను చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ అజెండానే అనుసరిస్తాయని విమర్శించారు. ఈ మూడు పార్టీలు కూడా కుటుంబ పార్టీలే అన్నారు. బీజేపీ 400కు పైగా లోక్ సభ స్థానాలు గెలిచి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. బోఫోర్స్ నుంచి 2 జీ స్కామ్ వరకు కాంగ్రెస్ అన్నింటా అవినీతికి పాల్పడిందని జాబితాను చదివారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇక, మియాపూర్ భూములు, ఔటర్ రింగ్ రోడ్డు, కాళేశ్వరం ప్రాజెక్టు ఇలా తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. కానీ నరేంద్ర మోదీ 23 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఉన్నప్పటికీ అవినీతి మచ్చ లేదన్నారు. ఓబీసీ, దళితులకు న్యాయం చేసే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. బీజేపీని గెలిపిస్తే నిజాం పాలన ఆనవాళ్లు లేకుండా చేస్తామన్నారు. బీఆర్ఎస్ అంటే భారతీయ భ్రష్టాచార్ సమితి అని ఎద్దేవా చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక అయోధ్య రామమందిరం నిర్మించామని, ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూ కశ్మీర్ ప్రజలకు న్యాయం చేశామన్నారు. సీఏఏ ఏ మతానికీ వ్యతిరేకం కాదని గుర్తించాలన్నారు. సీఏఏ విషయంలో రాహుల్ గాంధీ, మజ్లిస్, ప్రతిపక్ష పార్టీలు అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# ప్రతి ఎన్నికల ముందు నరబలి జరగాల్సిందే!

- మొదటి పేజి తరువాయి

ఓ వీడియో పంచుకుంది. ఘటన స్థలం వద్ద కొందరి వాయిస్ లతో కూడిన ఆ వీడియోలో... "ఆమెను ఇద్దరు తోసేశారంట" అని ఓ వ్యక్తి చెప్పడం గమనించవచ్చు. తాజాగా ఈ అంశంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ప్రతి ఎన్నికల ముందు నరబలి జరగాల్సిందేనంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అసలు, సైకో జగన్ పార్టీ వైసీపీ పుట్టిందే తండ్రి శవం దగ్గర అంటూ లోకేశ్ విమర్శించారు. బాబాయ్ బలితో 2019లో ఓట్లు దండుకుంది అని, ఇప్పుడు ఎందుకోసం గీతాంజలిని బలి తీసుకుందో? అని సందేహం వెలిబుచ్చారు. ఇంకా ఈ బలి జాబితాలో ఎందరు ఉన్నారో? అని ఆందోళన వ్యక్తం చేశారు.

"వైఎస్సార్ మరణంతో వైసీపీ పుట్టింది. గత ఎన్నికల వేళ బాబాయ్ శవంతో ఓట్లు పొందింది. వైసీపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమైన ప్రస్తుత దశలో ఓ మహిళ శవంతో వికృత రాజకీయాలు ఆరంభించింది. గీతాంజలి అనే ఆమెతో బలవంతంగా వీడియో రూపంలో అబద్ధాలు చెప్పించారు. ఆమె 7వ తేదీన ప్రమాదానికి గురైందో, ఆత్మహత్యాయత్నం చేసిందో తెలియదు కానీ... తీవ్రంగా గాయపడితే మెరుగైన చికిత్స అందించే ప్రయత్నం కూడా చేయలేదు ఈ వైసీపీ సైకోలు. ఆమె నాలుగు రోజులుగా మృత్యువుతో పోరాడితే వైసీపీ సైకోలు అటువైపు కూడా చూడలేదు. చనిపోయిన తర్వాత మాత్రం మృతదేహంతో మోసపూరిత రాజకీయాలు చేస్తున్నారు. గీతాంజలితో వైసీపీలోని పిల్ల సజ్జల గ్యాంగ్ చెప్పించిన అబద్ధాలను ఖండిస్తూ, టీడీపీ అభిమానులు ఆధారాలతో సహా 10వ తేదీన ప్రశ్నించారు.

ఇవన్నీ చూస్తుంటే... బాబాయ్ గొడ్డలిపోటును గుండెపోటుగా ప్రచారం చేసిన గ్యాంగ్... ఈ మరణాలన్నీ తమ వికృత రాజకీయాలకు వాడుకుంటున్నట్టు చాలా స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామంటూ నోటీసులు ఇచ్చిన ఆసుపత్రుల కమిటీ

ఏపీ ప్రభుత్వ వైఖరిపై ఆరోగ్య శ్రీ ఆసుపత్రుల ట్రస్టు యాజమాన్య కమిటీ తీవ్ర అసంతృప్తితో ఉంది. ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని, ఇప్పటికే మూడు పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం నుంచి ఇంకా రూ.850 కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో మార్చి 18 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తున్నామని ఆసుపత్రుల ట్రస్టు యాజమాన్య కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. దీనిపై ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఆసుపత్రుల కమిటీ డిమాండ్ చేసింది.

## గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం జగన్

తెనాలి యువతి గీతాంజలి విపక్షాల ట్రోలింగ్ కారణంగానే బలవన్మరణం చెందిందంటూ అధికార వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తుండడం తెలిసిందే. తాజాగా, ఈ ఘటనపై సీఎం జగన్ స్పందించారు. గీతాంజలి ఆత్మహత్య తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆడపిల్లల గౌరవ ప్రతిష్ఠలకు, మర్యాదలకు భంగం కలిగించే ఏ ఒక్కరినీ కూడా చట్టం వదిలిపెట్టదని సీఎం జగన్ హెచ్చరించారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమిర్ అలీ ఖాన్

- మొదటి పేజి తరువాయి

గవర్నర్ కు పంపిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాల నేపథ్యంలో వీరిద్దరి ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది. తుది తీర్పును వెల్లడించిన హైకోర్టు గవర్నర్ నిర్ణయాన్ని తప్పపట్టింది. దీంతో తాజాగా కేబినెట్ వీరిద్దరి పేర్లనూ ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ ఇవాళ తీర్మానం చేసి మరో మారు గవర్నర్ కు పంపింది.

## మహిళలు తీసుకునే రుణాలకు వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది

**హైదరాబాద్** :మహిళలకు తమ ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇస్తుందని... ఈ రుణాలకు ప్రభుత్వమే వడ్డీని చెల్లిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మహాలక్ష్మి స్వశక్తి మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారు. 6.10 లక్షల స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. 64 లక్షల మంది మహిళలు లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు..

తెలంగాణ కేబినెట్ మంగళ వారం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మరికొ న్నింటిని అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై త్వరలో జీవో ఇవ్వనుంది. పైరవీలకు తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనుంది. మొదటి విడతగా 4 లక్షల 56 వేల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం వడ్డీ లేని రుణాలు, రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలని కేబినెట్ తీర్మానం చేసింది.16 బీసీ కార్పోరేషన్‌ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. హౌసింగ్ కార్పోరేషన్ పునరుద్ధరణకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. 2008 డీఎస్సీ అభ్యర్థుల ఉద్యోగాలపై కసరత్తుకు నిర్ణయించింది. 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయించనుంది. గత ప్రభుత్వం ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన అంశంపై విచారణ చేపట్టాలని కేబినెట్ తీర్మానం చేసింది.జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విచారణ జరపనుంది. రెండు రోజుల్లో 93 శాతం రైతుబంధు నిధులు ఇవ్వనుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ చేపట్టాలని నిర్ణయించింది. 100 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని కమిటీకి సూచన చేయనుంది.ం

## ప్రతి ఇంటికీ మంచి చేస్తూ అడుగులు

ప్రతి అడుగులోనూ అభివృద్ధి అంటే ఇదీ అంటూ ప్రతి ఇంటికీ మంచి చేస్తూ అడుగులు వేయిస్తున్నామని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గతానికి ఇప్పటికీ తేడా గమనించమని కోరారు. విజయవాడ కనకదుర్గ వారధి వద్ద ఇరిగేషన్ రిటైనింగ్ వాల్, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సీఎం ప్రారంభోత్సవం చేశారు. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్ధిదారులకు అందజేశారు.

## మైహోమ్ కు కాంగ్రెస్ ప్రభుత్వం షాక్..

- మొదటి పేజి తరువాయి

ఈ భూములపై గత పదేళ్లుగా ఎటువంటి అనుమతులు లేకుండా మైహోమ్ సిమెంట్ సంస్థ భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టింది. అనేక వివాదాలు తలెత్తాయి. అప్పటి ప్రభుత్వ పెద్దల అండదండలతో భూదాన్ భూములను ఆక్రమించి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. భూదాన్ భూముల కబ్జా వెనుక గత ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేళ్లచెరువు గ్రామ రెవిన్యూ పరిధిని భూదాన్ భూముల ఆక్రమణ పై దృష్టి సారించింది. భూములను వెంటనే ఖాళీ చేయాలంటూ భూదాన్ గ్రామ్ దాన్ చట్టం సెక్షన్ 24%ూ% ద్వారా షోకాస్ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు వివరణ ఇవ్వాల్సిందిగా ఈనెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే భూదాన్ భూముల ఆక్రమించిన మైహోమ్ యాజమాన్యం సహా నలుగురు భూ ఆక్రమణదారులకు నోటీసులు అందజేసినట్లు మేళ్లచెరువు తహసిల్దార్ తెలిపారు.

# పాదేం వీరయ్యకి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలి”

- దునుకు రాము, పినపాక కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**పినపాక నియోజకవర్గం గత 36 ఏళ్ళగా కాంగ్రెస్ పార్టీని తన భుజాలపై మోస్తూ,ఎన్నోఏళ్లగా పార్టీకోసం నిక్కచ్చిగా, నికార్సుగా కాంగ్రెస్ పార్టీ జెండానే తన అజెండాగా తన ఊపిరిగా భావిస్తూ,కాంగ్రెస్ పార్టీనే తన ఊపిరిగా, ప్రజలే తన ఆయువుగా కీర్తిస్తూ, ప్రతి ఒక్కరిని కుటుంబ బంధంగా ఆత్మీయతతో పలకరిస్తూ, అహర్నిశలు పార్టీ కోసం, పార్టీ శ్రేయస్సు కోసం పరితపిస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ యంత్రాంగం లోనే అత్యంత సీనియర్ నాయకులుగా కొనియాడ బడుతున్న, పెద్దలు,భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆదివాసీ బిడ్డ పొదెం వీరయ్య పట్ల పార్టీ హైకమాండ్ తోడ్పాటునివ్వాలని, ప్రభుత్వంలో రాష్ట్ర కార్యవర్గంలో సముచిత -గౌరవ స్థానం కల్పించాలని కాంగ్రెస్ శ్రేణులుగా అధిష్టానానికి విన్నవిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

# విజయ సంకల్ప సమ్మేళనం “అమితిషా” సభకు బయలుదేరిన భద్రాచలం బీజేపీ నాయకత్వం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చి 12,,**బీజేపీ - తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం ఎల్బీ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించే విజయ సంకల్ప సమ్మేళనం బహిరంగ సభ జరుగుతోంది. ఈ సభలో పాల్గొనున్న భద్రాచలం బీజేపీ నాయకత్వం ప్రయాణించే బస్ ను బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభకు ముఖ్య అతిథిగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు. .తెలంగాణ బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షులకు, ఆ పై మండల, జిల్లా కమిటీల అధ్యక్షులకు, నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసే మార్గ నిర్దేశం చేస్తారనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్ల, దుమ్ముగూడెం , భద్రాచలం మండలాలకు చెందిన నాయకులు బయులు దేరారు. బిజెపి సీనియర్ నాయకులు జి.త్రినాథ రావు, బిట్రగుంట క్రాంతి, పసుమర్తి సతీష్, యం .మోహన్ రావు, ముక్కెర కోటేశ్వరి, నక్కా కన్నయ్య, కారం చిన్నయ్య, ఆపక శ్రీను, ముత్యాల శ్రీనివాస్, యం.నిఖిల్, సాయి, త్రినాథ్ రెడ్డి, సుందర్ రావు , శ్రీహరి టైలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొంటున్నారు.

# సిటీ స్టైల్ జిమ్ కు మూడు బంగారు పతకాలు ఒక సిల్వర్ పతకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**

మార్చ్ 09, 10, 11వ తేదీలలో హైదరాబాదు చందానగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు మూడు బంగారు పతకాలు ఒక సిల్వర్ పతకం సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి తెలిపారు. 69 కేజీల విభాగంలో, మామిడి భూమికకు సిల్వర్ పతకం మాస్టర్ -2 74 కేజీల విభాగంలో మహంతి వెంకట కృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) కి బంగారు పతకం, మాస్టర్- 4 83 కేజీల విభాగంలో గొర్రె దుర్గేశ్వరరావు కి బంగారు పతకం, మాస్టర్- 4 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్ రావు కి బంగారు పధకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు, తదితరులు అభినందించారు.

# పరామర్శిస్తూ.. ఓదారుస్తూ..

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన
- కూసుమంచిలో హఫీజ్ ఉద్దీన్ ఇంట రంజాన్ దీక్షా పరులతో ముచ్చట








**సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి:** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలం లో మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి.. ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకన్ గూడెంలో కంచర్ల ఉప్పమ్మ, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి, బొబ్బా అచ్చమ్మ, బయ్య నాగలక్ష్మి, ఎస్కే యాకూబ్ బీ లను పరామర్శించారు. ఆ తర్వాత గట్టుసింగారం, జుజుల్ రావుపేట గ్రామాల్లో పలువురి ఇళ్లకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సత్యనారాయణ రాజు, దాట్ల వెంకన్న, పడిశాల సక్కుబాయి, వెంకటి, నాగమ్మ, శ్రీరాముల నీలమ్మ ల ఆరోగ్య పరిస్థితిని అడిగారు. అనంతరం లింగారం తండా లో వడిత్యవెంకటరాం ను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడోద్దని.. అండగా ఉంటామని అభయమిచ్చారు.

**రాజీవ్ గాంధీకి నివాళి..ముస్లింలతో మాటామంతీ**

కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు హాఫీజుద్దీన్ నివాసానికి వెళ్లారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. తొలి రోజా (ఉపవాసం) దీక్షను చేపట్టగా శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్దలు, ముస్లింలతో ముచ్చటించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా.. ప్రశాంతంగా ఉపవాస మాసం గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు లింగారెడ్డి భీష్మాచారి, సూర్యనారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, బెల్లంపల్లి లక్ష్మీకాంతమ్మ, రవీందర్, కంచర్ల నరేందర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, సుధీర్ రెడ్డి , శ్రీనివాసరెడ్డి, మల్సూరు, కనతారు నాగయ్య, నాగండ్ల నరసింహారావు, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 13,14వ తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్ల్ గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన... కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# సాంబారు గిన్నెలో పడిన చిన్నారికి మెరుగైన చికిత్స అందించండి..

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సందర్శన




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ఇటీవల ప్రమాదవశాత్తు వేడి సాంబారు గిన్నెలో పడిపోయి తీవ్రంగా గాయపడిన పెరిక సింగారం గ్రామానికి చెందిన అడపాల మనోహర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొ%శీ%గులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఖమ్మంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాలుడితో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతం ఆస్పత్రి మెడికల్ సూపరింటె%శీ%డెంట్ ఎల్.కిరణ్ కుమార్ ను కలిసి..వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రి లోపల అంతా పరిశుభ్రంగా వుంచారని అభినందించారు. ఇలాంటి శ్రద్ధ నే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు దుంపల రవి, మంకెన వాసు తదితరులు పాల్గొన్నారు.

# పేద వరుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన యువ నాయకుడు శ్రీకాంత్




**సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 12.**

చేగుంట మండల పట్టణ కేంద్రంలో .మంగళవారం నాడు పొట్టి సత్యనారాయణ కుమారుడి వివాహానికి చేగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు .శ్రీకాంత్ తన వంతు సాయంగా పుస్తే మెట్టెలు ఇవ్వడం జరిగింది. సంద్రుగు. శ్రీకాంత్ మాట్లాడుతు దేవుడు నాకు ఇచ్చిన దాంట్లో నావంతు సహాయంగా .దానం చేయడంలోనాకు చాలా సంతోషం గా ఉంది అన్నారు . ఈ కరిక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ సీనియర్ నాయకులు.

పుర్ర.అగమయ. యూత్ అధ్యక్షుడు మద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామపంచాయతీ దగ్గర గ్రామం మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. బొడ్డు పెల్లి కృష్ణ మాట్లాడుతూ.

ఈ శిబిరంలో 18 ఏళ్ల నుండి 50 సంవత్సరాల లోపు వారికి ఉచితంగా అన్ని వ్యాధులకు మరియు గుండెకు సంబంధించిన వ్యాధులను పరీక్షించి ఉచిత మందులు రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో అందజేయడం జరుగుతుందని ఈ అవకాశం గ్రామంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని మాట్లాడినారు..

వైద్య సిబ్బందికి మరియు ఇక్కడికి వైద్యం కోసం వచ్చిన ప్రజలకు.

అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రామన్నపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సంఘం ఆదాయ,



**రామన్నపేట సి కే న్యూస్ మార్చ్ 12:**రామన్నపేట ప్రాథమిక, వ్యవసాయ, పరపతి సంఘం ఆదాయ,వ్యయాల వివరాలు, సమాచార ,హక్కు చట్టం ద్వారా అందించాలని సిపియం ఆద్వర్యంలో ,స.హ చట్టం దరఖాస్తును అందించడం జరిగింది. సమాచారహక్కు చట్ట 2005 ద్వారా అడిగిన సమాచారాన్ని, సకాలంలో అందించాలని సిపియం, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు గాదె నరేందర్,కల్లూరి నగేష్,గన్నెబోయిన విజయభాస్కర్,బైకాని నర్సింహ్మా తదితరులులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకత్వంపై మోపిన పూసపల్లి కుట్ర కేసును బేషరతుగా ఎత్తివేయాలి.



- ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పరిపాలన సాగించాలి:
- న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నాయకుల డిమాండ్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర రాష్ట్ర,జిల్లా స్థానిక నాయక త్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చి రాగానే పూసపల్లి కుట్ర కేసు బనాయించి నిషేధిత పార్టీగా సృష్టించడంలో కాంగ్రెసు పార్టీ అంతర్యం ఏమిటో అర్థమవుతుందని లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు జి అనురాధ అన్నారు.పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయా లని డిమాండ్ చేస్తూ ఈరోజు సిపిఐ(ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త గూడెం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా నాయకులు ఎల్.విశ్వనాథం అధ్యక్షత వహించగా కామ్రేడ్ అనురాధ మాట్లాడుతూ ఫిబ్రవరి 14వ తారీఖున ఆరోగ్యంలా బాగోలేక హాస్పిటల్ కి పోయి వస్తున్న సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ తో పాటు గోపి, పుల్లయ్య మరో ఇద్దరిని అరెస్టు చేసి 17 తారీకున కోర్టులో హాజరు పరిచి పరిచారని అన్నారు.కామ్రేడ్ పుల్లన్నను చిత్రహింసలకు గురిచేసి 24 మంది లీగల్ నాయకత్వం పై కేసు నమోదు చేశారని తెలిపారు. వీరిపై 120 (బి)రాజద్రోహం కేసు నమోదు చేశారు.

సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య, తెలంగాణ ఉద్యమం లో జేఏసీ కమిటీలో ఉన్నటువంటి కే.గోవర్ధన్, కార్మిక సంఘం నాయకులు జే. సీతారామయ్య పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వర రావులు ఈ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకమైన పాత్రను పోషించారో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదని చెప్పారు. ప్రజా నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం మైనదని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార సందర్భంగా న్యూ డెమోక్రసి. పార్టీకి ఆహ్వానం పంపి నేడు నిషేధపు పార్టీ అనడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజల పక్షాన గత 50 సంవత్సరాల నుండి అనేక ఉద్యమాలని చేసి పేద ప్రజలకి లక్షలాది ఎకరాలని సాధించి పెట్టామని,ఎన్నికలలో పాల్గొంటు ఆరుసార్లు ఎమ్మెల్యే, పలు జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచు గెలుచుకొని ఒక చారిత్రక విప్లవ పార్టీగా ఈ దేశంలోనే ఒక గుర్తింపు తెచ్చుకుందని వివరించారు.

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీపై గతంలో తెలంగాణ ప్రభుత్వం తాడ్వాయి,కిచ్చనపల్లి కేసులు పెట్టిందని, 50 రోజులకే కాంగ్రెసు ప్రభుత్వం ఈ నిర్బంధాన్ని కొనసాగిస్తుందని విమర్శించారు.

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికైన తర్వాత కొత్తగా ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ వాగ్దానం ఇచ్చినటు వంటి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య పద్ధతులలో పరిపాలన కొనసాగిస్తానని,స్వేచ్ఛను కొనసాగిస్తామని చెప్పినటు వంటి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అదే క్రమంలో పెట్టినటువంటి కేసుల్ని మొత్తం కూడా ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు.

లిసమావేశంలో సిపిఐ(ఎం.ఎల్) ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య,న్యూడెమో క్రసి జిల్లానాయకులు తుపాకుల నాగేశ్వరావు,ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్,రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్,ఎస్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు చారువాక,టిపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ మంతెన సంజీవరావు,తుడుం దెబ్బ జిల్లా నాయకులు కారం బుచ్చయ్య,జిల్లా నాయకులు,ఎట్టి ప్రశాంత్ పిడిఎస్ యు అధ్యక్షులు ఏ.సాంబ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.గణేష్ ఏఐకేఎంఎస్ నాయకు లు రామ్మూర్తి,హార్జ్యా, సున్నం భూలక్ష్మి, కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనానికి భారీగా తరలిన భద్రాద్రి బిజెపి శ్రేణులు

- బీజేపీ జెండా ఊపి బస్సులను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు కె వీ రంగాకిరణ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగిన బిజెపి విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బయలు దేరిన బస్సులను కొత్తగూడెం పోస్టు అఫిస్ వద్ద బీజేపీ జిల్లా కె వి రంగాకిరణ్ బీజేపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప సమ్మేళనంలో ముఖ్య అతిధిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరవుతున్న నేపద్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సుమారు 2000 మంది పోలింగ్ భుత్ అధ్యక్షులు ,ఆ పై స్థాయి నాయకులు, హాజరు కావడం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పోలింగ్ బూత్ అధ్యక్షులు నుండి ఆ పై స్థాయి నాయకులను అందరిని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, రాబోవు ఎన్నికల్లో బీజేపీ విజయం తధ్యం అని, మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, మండల అధ్యక్షులు పోలీజు క్రాంతి కుమార్, యాదిగిరి, మహాభూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పినపాక అసెంబ్లీ కన్వీనర్ పుణ్ణం బిక్షపతి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,ముత్యాల వెంకటేశ్వర్లు, గంగపూరి దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కురుమ బిడ్డకు పెద్ద ఉద్యోగం...

- సరస్వతి పుత్రిక...సౌజన్య
- రాష్ట్రంలో 15 వ ర్యాంక్ తో సాధించిన డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 12 :** పట్టుదల,కృషి,ఓర్పు,ఏకాగ్రత తో ముందుకు సాగితే,ఏదైనా సాధించ వచ్చని నిరూపించింది ఓ పేదింటి బిడ్డ. పుట్టింది పేదరికంలో నైనా, పట్టిన పట్టు విడువని విక్రమాదిత్యుని లా విజయం సాధించింది. పేదరికం ఎక్కిరించి నా,ఆకలి దహించి వేసినా,ఆర్థిక ఇబ్బందులూ ఎదురైనా,అధైర్య పడకుండా,ముందుకు సాగింది. జనగామ జిల్లా,దేవరుప్పుల మండలం పెద్ద మడూర్ గ్రామానికి చెందిన కురుమ దంపతులైన జోగు రాములు,పుష్ప ల సరస్వతి పుత్రిక సౌజన్య. చదువుల్లో ఎప్పుడూ మొదటి స్థానమే..పదవతరగతి లో 10 జీ పీ ఏ,ఇంటర్ బిపీసీ లో 960, బీ ఫార్మసీ లో 9.3, ఎం ఫార్మసీ లో 9.2,ఇప్పుడు టీఎస్ పీ ఎస్ సీ నిర్వహించిన డీ 1 పరీక్షలో రాష్ట్ర స్థాయి లో 15 వ ర్యాంక్ సాధించి,డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించింది. సరస్వతి పుత్రిక సౌజన్యను తల్లిదండ్రులతో పాటు,ఉపాధ్యాయులు,పలువురు ప్రముఖులు,కురుమ సంఘం నాయకులు,గ్రామస్తులు అభినందించారు.ఝు

# రామన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి

- కరువుతో ఎండుతున్న వరి పంటలను అధికారులు పరిశీలించాలి
- పంట నష్టాన్ని అంచనావేసి రైతులను ఆదుకోవాలి
- సిపియం ఆద్వర్యంలో తహసిల్దార్ కు వినతి



**రామన్నపేట సి కే న్యూస్ మార్చ్ 12:**రామన్నపేట మండలంను కరువు మండలంగా ప్రకటించి నీరు లేక ఎండిన వరి పంటలు పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపియం మండల కమిటి ఆద్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరగడంతో భూగర్బజలాల నీటిమట్టం తగ్గడంతో బోర్లు,బావులల్లో నీటి సామర్థం తగ్గింది. ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి వేసిన వరిపంట ఎండిపోవడంతో రైతులకు దిక్కు తోచని పరిస్థితి నెలకొన్నదన్నారు. పంటలు ఎండి పశువులకు గాసంగా మారుతుంటే వ్యవసాయ అధికారులు కనీస క్షేత్రస్థాయి పరిశీలన చేయడంలేదన్నారు. దర్మారెడ్డిపల్లి,పిలాయిపల్లి కాల్వలద్వారా నీరందించి భుగర్బజలం నీటిమట్టం సామర్థ్యాన్ని పెంచాలన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనావేసి ప్రతీ ఎకరానికి ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం అందించి రామన్నపేట మండలాన్ని కరువు మండ

# సిసి రోడ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల సిసి రోడ్ కు జరిగిన భూమి పూజ లో పాల్గొన్న ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం లో మండలం లో మారుమూల గ్రామల అభివృద్ధి కి కృషి చేస్తామని అదే విధంగా ఎన్నికల హామిలో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టీ మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిన్న జరిగిన భద్రాచలం సభలో ప్రారంబించటం పట్ల ప్రజలందరూ సంతోష పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి మడకం విజయ, సెక్రటరీ జ్యోతి, సీ పి ఐ, ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్, కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ మడకం శ్రీను పొడియం వెంకట కృష్ణ, కుంజా రాజేష్,మడివి హరనధ్, మడకం నరసింహారావు,మడకం రవి,అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో మచిలీపట్నం,పద్మావతి ఎక్స్ ప్రెస్ రైళ్లకు వెంటనే హాల్టింగ్ కల్పించాలి....

అఖిలపక్ష కమిటీ డిమాండ్





**సి కే న్యూస్ (సంపత్) మార్చి 12 :**ఆలేరు పట్టణం అసెంబ్లీ కేంద్రం మరియు మున్సిపాలిటీ కేంద్రము కానీ సరైన రైళ్ల వసతి లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాల నుండి ఆలేరులో ఎక్స్ ప్రెస్ ట్రైన్ ల హాల్టింగ్ కొరకు ఎన్నో ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.అలాగే 2019వ సంవత్సరంలో రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ కి మరియు 2021 సంవత్సరంలో రైల్వే జనరల్ మేనేజర్ గజానంద్ మాల్యాకి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నిలయం వద్ద వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది.ఇందులో ఆలేరులో ఐదు ఎక్స్ ప్రెస్ రైలు హాల్టింగ్ కావాలని కోరడం జరిగినది.దీనికి జనరల్ మేనేజర్ స్పందించి ఒకటి మచిలీపట్నంరెండు పద్మావతి ఎక్స్ ప్రెస్ రైలు ఆలేరులో హాల్టింగ్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే ఢిల్లీ రైల్వే బోర్డ్ చైర్మన్ గారికి ప్రతిపాదించడం జరిగినది కానీ ఇంతవరకు అమలు కాలేదు ఇటీవల రైల్వే శాఖ ప్రకటించిన ఆల్టింగ్ జాబితాలో ఆలేరు పేరు లేకపోవడం దారుణమైన విషయం రైల్వే అధికారుల చర్యలను తీవ్రంగా ఖండించుచున్నాము.వెంటనే రైల్వే అధికారులు స్పందించి ఆలేరు పట్టణంలో మచిలీపట్నం పద్మావతి ఎక్స్ ప్రెస్ హాల్టింగ్ కల్పించాలని ఈ ప్రకటనలో కన్వీనర్ పసుపునూరు వీరేశం కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్,చెక్క వెంకటేష్, మోరిగాడి శేఖర్, కమిటీ సలీం ఇక్కిరి సహదేవ్,అడవయ్య, కే.ఉప్పలయ్య,సముద్రాల సత్యం,బాంబే రవి,కామిటికారి అశోక్ డిమాండ్ చేయుచున్నాము.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన డిగ్రీ స్నేహితులు

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 12:**ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన సొత్తోజు రజినీకాంత్ కొన్ని ఆర్థిక అనివార్య కారణాల వల్ల 02/11/2023 న మరణించడం జరిగింది అతనికి భార్య,కూతురు,కుమారుడు ఉన్నారు ఈ విషయం తెలుసుకున్న తోటి మిత్రులు అతని కుటుంబానికి అండగా నిలవాలి అనే ఉద్దేశంతో తనతో డిగ్రీ చదివిన మిత్రులు అందరూ కలిసి పాప భవిష్యత్తు,పై చదువుల కోసం తమవంతుగా 55 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది

ఇట్టి డబ్బులను పాప సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ లో జమచేసి స్నేహానికి ఉన్న విలువను చాటుకోవడం జరిగింది.అకౌంట్ లో జమచేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ప్రసాద్ ముదిరాజ్,బాలకృష్ణ గౌడ్,కిషోర్, కమలాకర్ రెడ్డి తదితరులు అని రజినీకాంత్ కుటుంబసభ్యులకు తెలియజేయగానే వారు మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వారు చేసిన సహాయం ఎప్పటికీ మరవలేము అని కొనియాడారు.ఇలాంటి పనులు చేస్తూ స్నేహానికి ఉన్న విలువను పెంచాలి అని పలువురు మెచ్చుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ సభలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 12,**జోరుగా చర్చ సీఎం పర్యటనలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. రాములవారి దర్శనం, మణుగూరు ప్రజాదీవెన సభలోనూ ఆయన పాల్గొన్నారు. ఆయన త్వరలోనే కాంగ్రెస్ లో చేరుతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో కలివిడిగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. నిన్నటి సభలో సీఎం ఎమ్మెల్యేని ఉద్దేశించి మాట్లాడారు.

# అమిత్ షా సభకు బయలుదేరిన బిజెపి కార్యకర్తలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 12.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామము వొర్కట్ పెల్లి గ్రామములో ఉన్న బూతు ఇన్చార్జీలు ఈరోజు హైదరాబాదులో జరిగే అమిత్ షా సభకు. జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు కందుల తానేష్ ఆధ్వర్యంలో బయలుదేరినారు. కందుల తానేషు మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమని అన్నారు దేశ ప్రజలు నరేంద్ర మోడీని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని.

మూడోసారి విజయము నరేంద్ర మోడీదే అని అన్నారు.

## పొరికా బలరామ్ నాయక్ నీ అధిక మెజారిటీతో మనం గెలిపించుకోవాలి.

● చర్ల మండల కాంగ్రెస్ పార్టీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నియమించిన బలరాం నాయక్ కి చర్ల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ నాయక్ కి ఎంపీ టికెట్ వచ్చిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి జిల్లా రైతు కాంగ్రెస్ కన్వీనర్ ఇంద్ర గోపాల బుచ్చిబాబు పెద్దలు, బండారు రామకృష్ణ ఎంపీటీసీ పద్మ ఎస్టీ సెల్ నాయకులు ఇరప శ్రీనివాస రావు కోటి రెక్కల నాగరాజు కోటేరు ప్రసాద్ రెడ్డి ఆవుల శ్రీనివాసరావు కలసి అభినందనలు తెలియజేయడమైనది.

## అర్హులైన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి.

● సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాలపై ఎమ్మెల్యే కృషి పై కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్ట్ కార్మికులు.
● ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12, అర్హులైన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు (ప్రజా భవన్)లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవితాలను వెళ్లదీస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సొంత ఇల్లు అనేది ఒక కలగానే మిగిలిపోయిందని రేవంత్ రెడ్డినాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని పాయం వెంకటేశ్వర్లుని కోరారు, అదేవిధంగా తమ అభ్యర్థన మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయ్యేలా చూడాలని కోరుతూ సోమవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా మణుగూరులో జరిగిన ప్రజా దీవెన సభలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకుని వెళ్లిన సందర్భంగా వారు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ కృతజ్ఞతగా పూల మొక్కను బహుకరించారు అదేవిధంగా హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయ్యే విధంగా కూడా కృషి చేయాలని వారు పాయం వెంకటేశ్వర్లుని కోరారు ఈ కార్యక్రమంలో కే గురు మూర్తి, జి నాగేశ్వరరావు, ఉప్పల శివరామకృష్ణ, ఎం ట్రైసన్, కే నాగరాజు, ప్రదీప్, డి వెంకన్న ఎం వెంకటేశ్వర్లు పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## మతాల మధ్య చిచ్చుపెట్టే సీసీఏ బిల్లును వెనక్కి తీసుకోవాలి.

● ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల ఎత్తుగడలో భాగంగా రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిసి కేవలం ఓట్లు దండుకోవటం కోసం సిఏఏ బిల్లును వెంటనే అమలు జరపాలని నిర్ణయించడం దురదృష్టకర విషయం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 డిసెంబర్ 31 తరువాత వచ్చిన వారికి అంతకుముందు నివాసం ఉన్నవారికి కేవలం ఒక మతం వారిని కాకుండా వేరే మతాల వారికి పౌరసత్వం కొనసాగించమని చెప్పటం చాలా దురదృష్టకరం ,మన దేశంలో ఉన్నటువంటి అనేకమంది చదువు పేరుతో, ఉద్యోగాల,పేరుతో వ్యాపారాల పేరుతో, అనేక దేశాలకు వెళ్లి ఆయా దేశాలలో స్థిర నివాసం ఏర్పరచుకొని అక్కడ స్థిరపడుతున్న వారికి ఆయా దేశాలలో ఆ దేశం యొక్క పౌరసత్వాన్ని ఇస్తున్నప్పుడు మనదేశంలో దానికి భిన్నంగా కొనసా గించటం ఎటువంటి న్యాయం అక్కడ ఉన్నటువంటి లక్షల కోట్ల మంది యొక్క భవితవ్యం ఏమిటని సిపిఎం పార్టీగా ప్రశ్నిస్తున్నాం ఇటువంటి ఎన్నికల జిమ్మిక్కులు మానుకొని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ఈ సీఏఏ బిల్లును అమలు జరపకుండా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ బిల్లును వ్యతిరేకిస్తూ బిజెపి కి గట్టిగా గుణపాఠం చెప్తారని తెలియజేస్తున్నాం మన భారత రాజ్యాంగ%శీ% ప్రకారం అందరికీ సమాన హక్కు సమానమైన అవకాశాలు ఉంటాయని ఇది లౌకికవాద దేశమని దానికి అనుగుణంగా రాజ్యాంగానికి కట్టుబడి పరిపాలన కొనసాగించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని ఏంబి నర్సారెడ్డి హెచ్చరించారు హెచ్చరించారు

# పదవ తరగతిలో ఉత్తీర్ణత జీవితానికి గొప్ప మలుపు.

● జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12, మణుగూరు ఏరియా పివి కాలనీ సింగరేణి పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయదమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పాల్గొన్నారు.

సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ మరియు డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ 10వ తరగతి పరీక్ష రాయబోతున్న 58 మంది విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.... సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణాల విద్యకు నిలయాలు సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో పాటు వైజ్ఞానిక, సృజనాత్మ కతతో కూడిన ఉన్నత విద్యను భోదిస్తూ ఉంది. కాబట్టి సింగరేణి పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో తమ ప్రతిభను చాటుతు ఎంతో కీర్తి గడిస్తున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో ఉన్నత చదువులు చదువుతూ, జీవితానికి మలుపునిచ్చే 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి గొప్ప భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని తద్వారా తాము చదువుకున్న సింగరేణి పాఠశాల పేరు ప్రతిష్టలు మరింతగా పెంచాలని సూచించారు.

సింగరేణి పాఠశాల కరెస్పాండెంట్ మరియు డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ మాట్లాడుతూ.. సమయం ఎంతో విలువైనది కాబట్టి సెల్ ఫోన్ లకు, టివి లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని. 10వ తరగతి పరీక్షలకు సంసిద్ధంగా ఉన్న విద్యార్థులతో పాటు వచ్చే సంవత్సరం పదవ తరగతిలో ప్రవేశించనున్న విద్యార్థిని విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుతూ పై చదువులలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ప్రథమ శ్రేణి ర్యాంకులు సాధించడం ద్వారా గొప్ప విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చెయ్యాలి, సమాజానికి, దేశానికి స్ఫూర్తి దాయకమైన సేవలు అందించాలి అన్నారు.

సింగరేణి పాఠశాల హెచ్ఎం ఈజ్నీఎస్ స్వరూప రాణి మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన అధ్యాపకులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధతో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధం చేయడానికి ఎంతో కృషి చేశారు. కాబట్టి విద్యార్థిని విద్యార్థులు తమ వంతు బాధ్యతగా ఏకాగ్రతతో జాగ్రత్తగా పరీక్షలు రాసి 100% ఫలితాలతో పాటు వంద శాతం -10/10 ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు అతిధులచే పరీక్ష సామాగ్రిని అందజేశారు. అలాగే ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమ%శీ%లో ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య , ఎక్సలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ ఎండి యూసుఫ్, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ కల్యాణి, ఎన్ అనురాధ, ఎం కృష్ణబాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి జూపల్లి

● సాంస్కృతిక సారథి కళాకారుల సమస్యలను పరిష్కరిస్తాం
● మీ సమస్యలన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా
● రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర రవీంద్ర భారతిలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు సమ్మేళన కార్యక్రమంలో మంగళవారం పాల్గొనడం జరిగింది అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతూ తగిన భరోసాలు ఇవ్వడం జరిగింది మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఉద్యోగ క్రమబద్ధీకరణ , బదిలీలు, ఒకటో తారీఖున వేతనాలు, పీఆర్సీ అమలు, తదితర సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో, నిజాయితీతో పని చేస్తాం అనీ ఆయన అన్నారు అందరితో సమానంగా మీరు తలెత్తుకుని జీవించేలా చర్యలు తీసుకుంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ మీ మనసులో చోటు సంపాదించుకుంటూ ఆధునిక సమాజంలో ఇంకా సామాజిక అంతరం కొనసాగుతోంది సమాజంలో సంఘటిత శక్తి కొరవడింది.ఆడంబరాలకు పోయి లక్షల్లో ఖర్చు పెట్టి వేడుకలను నిర్వహిస్తున్నారు ఈ అంశాలపై ఆట, పాటల ద్వారా మూడ నమ్మకాలను పోగొట్టాలి సామాజిక రుగ్మతలు రుపుమాపేలా కవులు, కళాకారులు తమ రచనలు చేయాలి అని మంత్రి జూపల్లి తాగిన సూచనలు ఇవ్వడం జరిగింది ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యం తేవాలి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలి తెలంగాణ అమరుల త్యాగాలను, ప్రజా పోరాటాన్ని సోనియా గాంధీ గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది ప్రజల అకాంక్షలకు అనుగుణంగా గత బీఆర్ఎస్ పాలన కొనసాగలేదు అనీ ఆయన గత పాలనపై మండి పడడం జరిగింది గత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా అమరవీరులకు , కళాకారులకు హామీని ఇచ్చి మోసం చేసింది తాను రాజకీయ గురువుగా భావించే ఆచార్య జయశంకర్ సార్ ను కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారు అనీ ఆయన తెలిపారు గోటితో పోయేదానికి గొడ్డలి దాకా తెచ్చారు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు విద్య, వైద్యం అద్వానంగా తయారైంది విద్యా, వైద్యం కార్పొరేట్ సంస్థల పరం చేసి పేద ప్రజలను అప్పుల పాలు చేశారు కార్పొరేట్ విద్య వైద్యంతో సామన్యులపై అధిక భారం పడుతుంది ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారనీ గత ప్రభుత్వ తీరును ఆయన వ్యతిరేకించడం జరిగింది తెలంగాణ ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదు.కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందనీ ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశాం ఇవాళ మరొక హామీని కూడా అమలు చేయబోతున్నాం అనీ ఆయన తెలిపారు రవీంద్ర భారతీలో కార్యక్రమం ముగిసిన తర్వాత మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో కాసేపు ముచ్చటించి సెల్ఫీలు దిగారు



## శ్రీ విద్య పాఠశాల లో వీడ్కోలు కార్యక్రమం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కూనవరం రోడ్డులో గల శ్రీవిద్య పాఠశాల నందు ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు మిగతా తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులని పూలదండలతో సత్కరించారు. శ్రీవిద్య పాఠశాల సంస్థ చైర్మన్ మరియు సీఈఓ చైతన్య కృష్ణ మాట్లాడుతూ 10 వ తరగతి చదివే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకి, చదువుకున్న పాఠశాలకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ జి ఎం వేణు గోపాల్, ప్రిన్సిపల్ గోపాల్, రాజేష్, స్వరూప రాణి, రాంబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.




## అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులకు అన్నదానం.

● అన్నదానం కార్యక్రమం ని ప్రారంభించిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,ఎంపీపీ దొడ్డ. హైమావతి.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక అయ్యగారి పేట అభయాంజనేయ స్వామి దేవాలయం లో మంగళవారం అన్నదాన కార్యక్రమం కి 10,000/- రూపాయలు వల్లభనేని. లక్ష్మి కుమారులు పవన్, ప్రవీణ్ అన్నదానం కార్యక్రమం కి చేయూత గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ని సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డ. హైమావతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం ప్రతి మంగళవారం నిర్వహించడం చాలా గొప్ప విశేషం అని దానికి ఈ అన్నదానం చేయడానికి సహకరించినా దాతలు వల్లభనేని. పవన్, ప్రవీణ్ లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డ హేమావతి, దొడ్డ శంకర్ రావు,చల్లగుల్ల. క్రిష్ణయ్య, బొంతు. మాధవ రావు, నాగళ్ళ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## "పోరిక బలరాం నాయక్ నీ భద్రాచలం నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి...

ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12, దేశంలో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ ని భద్రాచలం నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనకు భారీ మెజారిటీ ఇచ్చి, ఆయన విజయంలో నియోజకవర్గ ప్రజలు కీలక భూమిక పోషించాలని కోరారు....

2009 పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన పోరిక బలరాం నాయక్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, భద్రాచలం నియోజకవర్గనికి కేంద్రం నుంచి అధిక మొత్తంలో నిధులు తీసుకొని వచ్చి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని.....

మరల ఇప్పుడు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న గిరిజన ముద్దుబిడ్డ పోరిక బలరాం నాయక్ ని గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అవ్వాలని ఆయన ఈ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ.

- 60 లక్షల మున్నూరు కాపుల కలల సాకారం
- మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్రంలో ఉన్న 60 లక్షల మున్నూరు కాపుల కల సాకారం అయిందని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో 24 శాతం జనాభా ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు వివక్షకు గురవుతున్నారని కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత తెలంగాణ ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించు కోవడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇచ్చిన మాట ప్రకారం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరు కాపుల్లో ఆత్మస్థైర్యం పెంచిందన్నారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ తో పాటు ఇతర కుల బంధువులకు దుమ్ముగూడెం మండలం మున్నూరు కాపు సంఘం కుల బంధువుల పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు సూరిబాబు తెలిపారు.

# ఎస్ ఎఫ్ ఐ జిల్లా టాలెంట్ టెస్ట్ లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థులు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,
రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ 10 వ తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా అత్యున్నత వేదికగా ఉండాలని టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.
అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎస్ ఎఫ్ ఐ పదోవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో బ్రిలియంట్ విద్యార్థులు తమ ప్రతిభను ఘనంగా చాటారు. జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ లో జిల్లాలో వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల ల విద్యార్థులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థుల్లో బ్రిలియంట్ విద్యార్థులు కె సతీష్ గౌడ్ ,కె నవనీత్ కుమార్ జిల్లా మెరిట్ ర్యాంకులు ఘనంగా సాధించారు..
ర్యాంకులు సాధించిన విద్యార్థులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ బహుమతులతో సత్కరించి రాబోయేపబ్లిక్ పరీక్ష పదో తరగతిలో మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు , తలిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులను కొనియాడారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మున్నూరు కాపు సంఘం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 12,
క్యాబినెట్ మీటింగ్లో రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపుల అందరి తరపున రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న పటేల్ సారధ్యంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గం రాష్ట్రం మొత్తం తిరిగి ,మున్నూరు కాపుల సమస్యల పై అధ్యయనం చేసి రాష్ట్రం ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని స్థానిక శాసనసభ్యులు మంత్రులు కలిసి అనేక దపాలుగా వినతి పత్రాలు అందించి, మున్నూరు కాపు కార్పొరేషన్ సాధించడంలో కొండ దేవయ్య పటేల్ విజయం సాధించారాని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కి అలాగే సహచర క్యాబినెట్ మంత్రులకు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటులో చొరవ చూపిన , ఏర్పాటు చేయడానికి మున్నూరు కాపుల తరపున పోరాడినటువంటి మున్నూరు కాపు సోదర సోదరీ మణులందరికీ పేరుపేరునా రాష్ట్ర కార్యవర్గం తరపున ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు, అనంతరం మిఠాయిలు పంచి రేవంత్ ప్రభుత్వానికి అభినందలు తెలిపారు.

# పోరాడి నేలరాలిన పోరు బిడ్డ విక్రమ్.

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్




సికె న్యూస్ నారాయణపురం మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి 12:పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి నేల రాలిన పోరు బిడ్డ విక్రమ్ అని సీ పీ ఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.మార్చ్ 12 న, సీ పీ ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండడి సత్తిరెడ్డి(విక్రమ్ సార్)31 వ,వర్ధంతి సభ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంలో జరిగింది.ఈ సభకు సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు గుదే అచ్చయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,విప్లవంలో అందులో,నిత్య నిర్బంధాలు,దాడులు,పోలీస్ హింసలు, శత్రు దాడులు,దౌర్జన్యాలను అన్నింటిని ఎదుర్కొని,ప్రజల కోసం చివరి వరకు విప్లవంలో నిలడడం అందరికీ సాధ్యం కాదని,కొందరే నని ఆ కొందరిలో కామ్రేడ్ విక్రమన్న ఒకరని అన్నారు.పుట్టిన ఊరును,భార్య పిల్లలను వదిలి ప్రజలే ప్రాణంగా బతికిన విక్రమన్న, సిపిఐ ఎం.ఎల్ డెమోక్రసీలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులుగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించాడని అన్నారు.
దున్నే వారికే భూమి లక్ష్యంగా పీడిత తాడిత దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాల నిర్మించిన కామ్రేడ్ విక్రమ్ అన్న ఖమ్మం వరంగల్ ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ గిరిజన ప్రజలకు పోడు భూముల ఆక్రమణ కోసం పెద్ద ఎత్తున పోరాటం కొనసాగించాడని ఈ క్రమంలో ప్రజల మన్ననలను పొంది ప్రజలచే బక్క భీమన్నగా విక్రమంగా పిలిపించబడ్డాడని అన్నారు.దోపిడీ పాలకవర్గాలు అధికారంలో ఉన్నంతకాలం ఈ దేశంలో ఏ ఒక్క చిన్న సమస్య కూడా పరిష్కారం కాదని దానికి ప్రజలంతా ఐక్యంగా విప్లవ మార్గంలో పోరాటాలలో భాగస్వామ్యం అయినప్పుడు దోపిడీ వ్యవస్థను కూల్చగలమని దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం ఏర్పడుతుందని ప్రజలకు విముక్తి కలుగుతుందని కామ్రేడ్ విక్రమన్న దృఢంగా ముందుకు సాగాడని అన్నారు.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, దేశంలో కుప్పలు కుప్పలుగా ఉన్నటువంటి ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, రైతాంగ ఉద్యమాలను అణిచివేయడం, కార్మిక వర్గ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను రద్దు చేయడం, దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను మల్టీనేషన్ కంపెనీలకు, బడా కార్పొరేట్ శక్తులకు, సామ్రాజ్యవాదులకు అప్పజెప్పడమే ధ్యేయంగా ఎంచుకొని, దేశాన్ని హిందూ రాజ్యంగా ఏర్పరిచి, దేశంలో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ మత సామరస్యాన్ని భంగపరుస్తూ ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కొర్ర మంగ్యా, దోటీ బిక్షం, గుదే రవీందర్ మానుపాటి యాదయ్య గండికోట సత్తయ్య, గుదే సత్తేమ్మ, గండికోట లక్ష్మి, కొర్ర బుజ్జి, దాసరి పెద్దులు,దాసరి అంతమ్మ, దుబ్బాక పెంటయ్య, పగిల్ల నర్సింహా, కుమ్మరి బచ్చయ్య, కొర్ర రాము, కొసనం నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**సీసీ రోడ్ల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.**



సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.మండల పరిధిలోని రామనగరం గ్రామం లో సుమారు 31 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు మరియు గ్రామం లో పలు అభివృద్ధి పనులు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించినారు.మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కీ అన్ని విధాలా సహకరిస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి మరియు ఖమ్మం జిల్లా మంత్రివర్యులు కు ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవటం కళ నేరవేరుతుంది అని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు సంతోషం గా వున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాచలం ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు మరియు కళ్ళజోళ్ళు పంపిణీ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,
భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తున్న 20 మంది పోలీస్ సిబ్బంది కి మంగళవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ టౌన్ సిఐ సంజీవరావు గారి చేతులమీదుగా హెల్మెట్లు , కళ్ళజోడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించగా, కార్యక్రమాన్ని ఉద్దేశించి టౌన్ సీఐ సంజీవరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్లు విధిగా ఉపయోగించాలని మరియు అందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అదే విధంగా పోలీసుల్ని ఉదాహరణకు తీసుకొని ప్రజలు కూడా ద్విచక్రాన్ని నడిపే సమయంలో హెల్మెట్లు ఉపయోగిస్తారని ఆయన తెలిపారు. వేసవి కాలంలో రోడ్డు పై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బంది లేకుండా విధుల సమయంలో వేడి నుండి తప్పించుకోవడానికి కూలింగ్ గ్లాస్ లను అందజేశారు . ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ను సిఐ సంజీవ రావు అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ టు వీలర్ నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి ఒక అలవాటుగా చేసుకోవాలని ప్రజలను కోరారు.

# విద్యారంగ అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి విశేషమైనది.

- తెలంగాణ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ
- ఎస్ఎఫ్ఐ పదవ తరగతి టాలెంట్ టెస్ట్ లో రాణించిన విద్యార్థులకు బహుమతులు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని పాత కొత్తగూడెం తెలంగాణ హైస్కూల్ లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఫిబ్రవరి 26న నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభా కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అధ్యక్షత వహించారు, జిల్లాలో శ్రీవిద్య, త్రివేణి, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు వి నయీషా, వి హిమశ్రీ, ఎం సాయి అవినాష్ మొదటి, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు ఐదు వేలు,మూడు వేలు, పదిహేను వందలు రూపాయలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిధులుగా తెలంగాణ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవీలత, ఇల్లందు గౌతమ్ బుద్ధ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రానున్న పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ నిర్వహిస్తుందనీ, విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, విద్యార్థులను మానసికంగా దృఢంగా తయారు చేసేందుకు, వివిధ రకాల టీఎస్ ఆర్జేసీ పాలీసెట్ వంటి అనేక రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా పరీక్ష నిర్వహించామనీ, జిల్లా వ్యాప్తంగా 167 పాఠశాలల నుండి 7000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారనీ తెలిపారు. సహకరించిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, పాఠశాలల ఉపాధ్యాయులు రూపా,అనోయిషీ,రవి, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత ఉపముఖ్యమంత్రి ని అవమానించడం సరికాదు.

- టీ ఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి

సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 12: చేగుంట మండల కేంద్రంలో మంగళవారం ఎంఆర్పిఎస్ టీ ఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాట్లాడుతూ 11-03-2024 సోమవారం జరిగినటువంటి యాదగిరిగుట్ట ఆలయంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిని కింద కూర్చోబెట్టడం సరైనది కాదని దళితున్ని అవమానించినట్టు. దాని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసారు, ఒక దళితుడు అనే ఉద్దేశముతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ కు విరుద్ధంగా ముఖ్యమంత్రి తర్వాత హెూదా కలిగి యున్న డిప్యూటీ సీఎం స్థాయిని కించపరిచే విధంగా క్యాబినెట్ మంత్రుల కన్నా తక్కువ స్థాయిలో కూర్చోబెట్టడం ఎంతవరకు సమంజసమని ఎమ్మార్పీఎస్ దళిత ప్రజా సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి రాష్ట్ర కార్యదర్శి గుడ్డి కృష్ణ, రాష్ట్ర నాయకులు బాలసాయి హరిప్రసాద్,ఏకలవ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నీల రాములు,మాసాయి పేట మండల అధ్యక్షులు చేపూరి సాయిబాబు,చీమల బిక్షపతి మండల నాయకులు,నీల రాములు,బండి రాములు, బండి ఎల్లం, నర్సింలు,తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు



# టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నూతనంగా ఎన్నికైన నవీన్ రాథోడ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాత కమిటీని రద్దు చేస్తూ, ఈరోజు నూతన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ను నియమిస్తూ అధికారికంగా ప్రకటించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా జూలూరుపాడు మండలానికి చెందిన నవీన్ రాథోడ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ అధికారికంగా ప్రకటించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ మాట్లాడుతూ తనపై అపార నమ్మకంతో ఎంతో ఉన్నతమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య కి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యేలు, మండల అధ్యక్షులు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# శీనన్న నేతృత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- కాంగ్రెస్ శ్రేణుల ఇళ్లకు వెళ్లి ఆత్మీయ పలకరింపులు



**తిరుమలాయపాలెం సి కె న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మరింత లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలో ముమ్మరంగా పర్యటించారు. తొలుత తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి గోపాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఆ తర్వాత పాతర్లపాడులో నేలమర్రి రామచంద్రు ఇంట నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా నగేష్ గౌడ్ ఇంటికి వెళ్లి.. యోగక్షేమాలు తెలుసుకున్నారు. హస్నాబాద్ గ్రామంలో తిరుపతమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

పైనంపల్లి, జూపెడ, కాకరకాయిలో సమావేశాలు..

అనంతరం పైనంపల్లి లో కాంగ్రెస్ నేత గంద్ర గోపాలరావు నివాసంలో, జూపెడలో వనవాసం నరేందర్ రెడ్డి, కాకరవాయిలో గూడూరు ఉపేందర్ నివాసాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసేలా పాలన సాగుతోందని తెలిపారు. మహిళలు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతీ యువకులకు అర్హత మేరకు లబ్ధి జరిగేలా.. విజయవంతంగా అడుగులు పడుతున్నాయని అన్నారు. మన మంత్రి పొంగులేటి శీనన్న ఏ సమస్య వచ్చినా.. అందరికీ అండగా నిలుస్తారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పిటిసి బెల్లం శ్రీను, కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, చల్లా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, ఎల్ . శ్రీను, గుగ్గిళ్ళ అంబేద్కర్, పోలేపొంగు సంజీవులు, బత్తుల రవికుమార్, పోట్ల ప్రవీణ్, సైపుద్దీన్, ఊర వెంకటేశ్వర్లు, గుండెబోయిన ముత్తయ్య, ఉప్పునూతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించిన ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి



**ఖమ్మం / తల్లాడ మార్చి 12, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న తాగునీటి బో నీలాద్రి దేవస్థానం డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి సోమవారం మరమ్మత్తులు చేయించారు. బోరు చుట్టు నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం ఈ బోరు నుండి తల్లాడలోని గొల్లగూడెం రూట్లో ఉన్న కాలనీ ప్రజలతోపాటు గొల్లగూడెం గ్రామస్తులు తాగునీరును వాడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఆ బోరు చుట్టూ పిచ్చి మొక్కలు, నిల్వ ఉన్న నీరు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన పొక్లెయిన్ సహాయంతో మరమ్మతులు చేయించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ గొల్లపూడి నాయకులు బీరెడ్డి ముత్తారెడ్డి ఆ పనులను దగ్గర నుండి చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి అభినందనలు తెలిపారు.

# మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని తండ్రి పబ్బు చంద్రయ్య అనారోగ్యం వలన పరమపదించినారు..



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ తండ్రి పబ్బు చంద్రయ్య అనారోగ్యం వలన మృతి చెందినారు. అదే గ్రామంలో జాడిగే మాణిక్యమ్మ కూడా అనారోగ్యం వలన మృతి చెందినారు. ఇరువురి కుటుంబాలను మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి. మండల నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి ముద్దసాని నరసింహారెడ్డి యాస ఉర్వమ్మ మరియు
కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కుటుంబాన్ని ఓదార్చి ఘనంగా నివాళులర్పించినారు.

# సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా యువ కార్యనిర్వాహకుడు కర్రీ నాగేంద్రబాబు ఎంపిక

"కో ఆర్డినేటర్ హెూదాకు సమర్థత కలిగినవాడే నాగేంద్రబాబు,అని పట్టెం నవీన్ నిర్ధారణ"



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా కర్రీ నాగేంద్రబాబు కి మగ్గాలు,
నూతన తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎంపిక కార్యక్రమంలో భాగంగా, పలువురి అభిప్రాయం మేరకు నాగేంద్రబాబు గతకాల పనితీరును బట్టి,నాయకుడు అనే వాడు పదవిలో కాదు ప్రజల్లో ఉండేవాడు కావాలనే సిద్ధాంతాన్ని ఉద్దేశించి పార్టీ తీసుకున్న కీలక నిర్ణయమే" ములుగు జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రాజుపేట గ్రామానికి చెందిన కర్రీ నాగేంద్రబాబు గత కాలంలో చేసిన పనితీరు బట్టే మళ్లీ ఈ నిర్ణయం తీసుకున్నామని. సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ పట్టెం నవీన్ కుమార్ తెలిపారు. మరో మారు ములుగు జిల్లాలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా' నాగేంద్రబాబు ఎంపికైనందుకు పార్టీ తరఫున మరియు నాగేంద్రబాబు శ్రేయోభిలాషులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పట్టెం నవీన్ కుమార్. కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కొరడా జలుపించిన టాస్క్ ఫోర్స్



**సి.కె.న్యూస్ (మంథని ఇంచార్జ్ జ్యోతి కుమార్ కన్నూరి) మార్చి 12:** మంథని నియోజకవర్గం మంథని పట్టణ ప్రాంతంలో మంగళవారం ఉదయం ఆకస్మికంగా జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అనుమతి లేకుండా ఉన్నటువంటి అక్రమ నిర్మాణాలను సీజ్ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే మంథని పట్టణ ప్రాంతం మున్సిపల్ ఏరియాలో చాలామంది నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం జరిగిందని కొందరు పైఅధికారులకు ఫిర్యాదు చేయగా పై అధికారుల ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం రంగంలోకి దిగింది. టాస్క్ ఫోర్స్ టీం లీడర్ గిరి మరియు మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, పోలీసు సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది, ఆర్ అండ్ బి శాఖ బృందంతో కలిసి అక్రమంగా నిర్మించినటువంటి ఐదు కట్టడాలలో రెండు భవనాలను సీజ్ చేస్తూ మిగతా మూడు నిర్మాణాలను కూల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ టీం లీడర్ గిరి మాట్లాడుతూ ఇకపై అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టిన ప్రభుత్వ పరంగా చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ ఫ్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

# చలో హైదరాబాద్.ఉద్యమకారుల పోరం సదస్సుకు బయలుదేరిన వలిగొండ ఉద్యమకారులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమకారుల పోరం సభ్యులు హైదరాబాదులో జరిగే సదస్సు సభకు జిల్లా అధ్యక్షులు సంఘీ శెట్టి క్రిస్టఫర్ సౌజన్యంతో.

వలిగొండ మండలం అధ్యక్షులు గంధమల్ల మల్లమ్మ ఆధ్వర్యంలో. ఉద్యమకారులు కొండూరు నీలమ్మ మారగోని యాదమ్మ. మారగోని పద్మ. అంజమ్మ.సునీత. బత్తుల మంగమ్మ. శీలం ఇందిరా. శీలం స్వామి. బత్తిని రవి.కొండూరు సత్తయ్య. బయలుదేరినారు వారు మాట్లాడుతూ. తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేసినాము అయినా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదని. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి. గుర్తింపు కార్డులు ఇచ్చి మా కుటుంబాలను. ఆదుకోవాలని మాట్లాడినారు.

# కన్నాయిగూడెం మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి

"ముఖ్య అతిథులుగా కన్నాయిగూడెం మండల జడ్పీటిసి ఎం.పీ.పీ ఎమ్మార్వో"



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో మంగళవారం రోజు జరిగిన ప్రజా కార్యక్రమంలో గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ – రూరల్ డేవలప్ మెంట్ స్త్రీ శిశు శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క ) ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలోని 26 కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిన చేసిన కన్నాయిగూడెం మండల్ జడ్పీటీసీ నామకరం చందు గాంధీ' మండల్ ఎం.పీ.పీ జనగాం సమ్మక్క మరియు మండల్ ఎమ్మార్వో సలీమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు మండల్ వైస్ ఎం.పీ.పీ బొల్లె భాస్కర్' మండల్ ఆర్.ఐ గణేష్ కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షులు మంగళరాపు సత్యం, స్థానిక ఎం.పీ.టీ.సీ ఆలం నర్సక్క, రాంబాబు మండల్ సీనియర్ నాయకులు సునార్కని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వీడ్కోలు సమావేశం చేగుంట కృష్ణవేణి స్కూల్లో




**సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్12:** మెదక్ జిల్లా, చేగుంట మండలం లోని స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చేగుంటలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం (ఫేర్వెల్ డే) 9వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేయడం జరిగినది. పదో తరగతి విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ సమయాన్ని వృధా చేసుకోకుండా ఇష్టపడి చదవాలని స్కూలుకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ జి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పులబోయిన నాగరాజు, లింగమూర్తి, రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ వివేకవర్ధన్, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఇన్చార్జీలు వెంకటలక్ష్మి, రజిని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు సీసీ కెమెరా నిమిత్తం నగదు వితరణ




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం మార్కెట్ యార్డ్ ఆటో స్టాండ్ ఏరియా లో మంగళవారం భద్రత కొరకు అడ్డా ఆటో డ్రైవర్లు అందరు కలిసి సి సి కెమెరా ఏర్పాటు కొరకు భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ కి నగదు ని అందజేశారు.

# పలు నూతన అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రివర్యులు దనసరి అనసూయ - సీతక్క



"కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనా.!"
"ప్రజా పాలన అంటే మాటల్లో చెప్పే అభివృద్ధి కాదు చేతుల్లో చూపే పనితనం"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కేంద్రములో 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను మరియు పలు రకాల కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా – కాటాపూర్ లో మసీద్ ప్రహరీ గోడ మరియు సీసీ రోడ్డు – బిరెల్లి గ్రామములో సీసీ రోడ్డు – వీరా పూర్ గ్రామములో సీసీ రోడ్డు,మరియు బోరు%ం%పైపు లైన్ – రంగా పూర్ గ్రామములో సీసీ రోడ్డు ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆరెమ్ లచ్చు పటేల్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కల్యాణి
మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్,మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్,తోపాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల,జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి..






● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 12:**రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.మంగళవారం నాడు ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్,స్పెషల్ సమ్మరీ రివిజన్,ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్, స్వీప్ అవగాహన తదితర కార్యక్రమాలను సమీక్షిస్తూ...ఓటర్ జాబితాపై విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని జాబితాను రూపొందించాలని అన్నారు.ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు.మాన్ పవర్ మేనేజ్మెంట్ సంబంధించి ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్లైన్ నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు.పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని,స్వీప్ కార్యక్రమాలకు సంబంధించి ఓటరు అవగాహన,ఓటు హక్కు వినియోగంపై విద్యాసంస్థలలో యువతకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని,ఓటింగ్ శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు ఉండాలని సూచించారు.మొదటి రాండమైజేషన్ ప్రక్రియ అన్ని పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి ఒకే సమయంలో నిర్వహించేలా తేదీ సమయం సూచించడం జరుగుతుందని తెలిపారు. వల్నరబుల్ మ్యాపింగ్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వివరాలను పంపాలని సూచించారు.ఎన్నికల షెడ్యూలు ప్రకటన వెలువడిన మొదటి 24, 48, 72 గంటలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులకు,టీములకు, పోలీస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. సువిధ ద్వారా అనుమతులు, “ సి” విజిల్ ద్వారా నిర్ణీత సమయంలో ఫిర్యాదుల పరిష్కారం,బందోబస్తు ప్లాన్, పోలీసు సిబ్బంది రాండమైజేషన్ చూడాలని, నిబంధనల ప్రకారం నామినేషన్ల ఆమోదం,తిరస్కరణ చేపట్టాలని అన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ స్క్వాడ్ టీముల వాహనాలలో వెబ్ కేమరాలు,జిపిఎస్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు.85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే హెూమ్ ఓటింగ్ కోసం పోలింగ్ బూత్ సెటప్ ఏర్పాటు చేయాలని, అందుకు సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, వాటిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఆలేరు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి,డిప్యూటీ తాసిల్దార్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళా మృతి



**సికే న్యూస్ అడ్డగూడూరు ప్రతినిధి(రాజు )మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో బోనాల లక్ష్మీ భర్త యాదగిరి భార్య తన సొంత పొలంలో పనులు చేస్తున్న సమయంలో బోరు బావి వద్ద ఉన్న 11 కెవి హై టెన్షన్ త్రీఫేస్ లైన్ ఒకటి తెగి బోనాల లక్ష్మీ మీద పడడంతో కరెంటు షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది, వివరాలకు వెళ్తే బోనాలు లక్ష్మీ భర్త యాదగిరి దంపతులకు నలుగురు ఆడపిల్లలు ఒకరు కొడుకు అని బంధువులు తెలిపారు , ఈ సంఘటన ఏ విధంగా అయిందో తెలుసుకోవాలని విద్యుత్ అధికారుల ను గ్రామస్తులు హెచ్చరించారు, బోనాల లక్ష్మీ కుటుంబానికి తక్షణమే రైతు బీమా పథకాన్ని అమలు చేసి, బోనల లక్ష్మీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు

## గడపగడపకు మన ప్రభుత్వం



**సీ కే న్యూస్ ప్రతినిది:** బాలినేని శచీదేవి ఈరోజు ఒంగోలు లో ని స్థానిక 43,44వ డివిజన్ మహిళలతో మమేకం స్త్రీ శక్తి తో శచీదేవి బాలినేని శ్రీ కావ్య ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అదేవిధంగా గౌరవనీయులు మన ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగనన్నని ఎన్ను కోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గారు, డివిజన్ అధ్యక్షులు,మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు వాసాన్న అభిమానులు పాల్గొన్నారు

# జనం కోసం జనార్ధన్ మరియు బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటి



**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ),12మార్చి** ఈరోజు ఒంగోలు నగరంలోని 11వ డివిజన్(క్లొపేట) నందు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు,డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.ఈ కార్యక్రమం లో మంత్రి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరావు,క్లస్టర్ ఇంచార్జి షైక్ కపిల్ బాషా,బండారు మదన్,11వ డివిజన్ అధ్యక్షులు గంగవరపు సందీప్, పుల్లంశెట్టి మని, గుర్రాల రాజ్ విమల్, ఎద్దు శశికాంత్ భూషణ్,తెనాలి సింగ్ మాస్టార్, జెన్నీ దివాకర్, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన యం యల్ ఏ బాలినేని శ్రీనివాసరెడ్డి



**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య )మార్చి 12** ఎర్రజర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఒంగోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి. 20 లక్షల రూపాయలతో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు. 29 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ చేయూత కార్యక్రమంలో బాలినేని పాల్గొన్నారు. బాలినేని మాట్లాడుతూ. 45బి60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ అక్కచెల్లెళ్లకు. ప్రతి ఏటా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 18.750 రూపాయల చొప్పున. లంచాలకు తావు లేకుండా నేరుగా అక్కచెల్లెమ్మల ఎకౌంట్లోకి నగదు బదిలీ చేస్తున్నాడని బాలినేని తెలిపారు. గతంలో ఏ పథకం కావాలన్నా ఎమ్మార్వో ఆఫీసులో ఎండిఓ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణాలు చేయాల్సిన పరిస్థితిని ఇప్పుడు నేరుగా అవినీతికి తావు లేకుండా మీరు కష్టపడకుండా అర్హులను గుర్తించి మీ అకౌంట్లో డబ్బులు జమ చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు సచివాలయం వైయస్సార్ విలేజ్ క్లినిక్ ను రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రతినెల ఉదయాన్నే పింఛను అందజేస్తున్నామని. సచివాలయాల ద్వారా ఈ అవసరం ఉన్న మీ గ్రామంలో ఉన్న సచివాలయంలో అనేక రకాల సర్టిఫికెట్లను పొందవచ్చునారు. ఈ గ్రామంలో 200 మందికి ఇళ్ల పట్టాలను ఒంగోలు నగరవాసులతోపాటు మీకు అందిస్తామన్నారు. మీరందరూ సంతోషంగా ఉండాలంటే జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావాలన్నారు. ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలిపించాలని పిలుపునిచ్చారు. మీకు ఏ సమస్య వచ్చినా ఈ వాసన ఉన్నాడని గుర్తుపెట్టుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ

## ఐక్యమత్యంతో వైసీపీ జెండా ఎగురవేయాలి-మంత్రి మేరుగ నాగార్



**సీకే న్యూస్ , మార్చి 12,** జిల్లా ప్రతినిధి, పెంచలయ్య :కొండపి నియోజకవర్గం లోని దళితులందరూ ఐకమత్యంతో వైసీపీ జెండా ఎగురవేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగా నాగార్జున తెలిపారు. మంగళవారం స్థానిక గంజి వారి కళ్యాణ మండపంలో దళిత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, మంత్రి సురేష్ ముఖ్య అతిధిగా విచేశారు.ముందుగా పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ముందు గా బాణాసంచా కాలుస్తూ తప్పెట్లు తాళాలతో మంత్రి మేరుగా నాగార్జున, మంత్రి సురేష్ కు దళిత సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేరుగా నాగార్జున మాట్లాడుతూ రానున్న ఎలక్షన్ లో కొండేపి నియోజకవర్గంలో దళిత సోదరులందరూ ఐక్యమత్యం గా మంత్రి సురేష్ ఆదరించి,అత్యంత దిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దళితుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయనను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. అదేవిధంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దళిత సోదరులందరూ కలిసి కట్టుగా ఒక్కసారి ఆదరించాలని అభివృద్ధి ఎలా చేయాలో చూపిస్తానని తెలిపారు.ప్రతి ఒక్క దళిత సోదరులు కు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మేరుగా నాగార్జున, మంత్రి సురేష్ లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చుక్కా కిరణ్ కుమార్,

## కొల్లాపూర్ పీజీ కాలేజీ లో ఘనంగా మహిళల దినోత్సవం

ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ మార్క్ పోలోనియస్







**సీ కే న్యూస్ ప్రతినిధి,తరుణ్ కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక పీజీ సెంటర్ పాలమూరు యూనివర్సిటీ లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అందులో భాగంగా మహిళా సాధికారికత ఉత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ మార్క్ పోలోనియస్ మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనం గురించి వారు సాధించినటువంటి ఘనతల గురించి వారు విద్యార్థులకు వివరించడం జరిగింది అదేవిధంగా విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు ఈ సందర్భంగా కళాశాలలోని మహిళ సిబ్బందిని అధ్యాపకులు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మహిళా దినోత్సవ సందర్భంగా వారికి కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్ మరియు కళాశాల లెక్చరర్స్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి.

ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు, మర్యాదలకు భంగంకలిగించే వారిని చట్టం వదిలిపెట్టదన్న సీఎం

**సీ కే న్యూస్ ప్రతినిది:**తెనాలి యువతి గీతాంజలి ఆత్మహత్య ఘటనపట్ల ముఖ్యమంత్రిజగన్ తీవ్ర విచారం వ్యక్తంచేవారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని సీఎం అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆడపిల్లల గౌరవ ప్రతిష్టలకు, మర్యాదలకు భంగం కలిగించే ఏ ఒక్కరినీ కూడా చట్టం వదిలిపెట్టదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కారణంగా తన కుటుంబానికి ఎంతో మేలు జరిగిందంటూ గీతాంజలి ఇచ్చిన వీడియో ఇంటర్వ్యూపై ప్రతిపక్షాలకు చెందిన సోషల్మీడియా కార్యకర్తలు అనుచిత వ్యాఖ్యలు పోస్టు చేయడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందంటూ కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.